

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి



సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న సిబ్బంది



సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న సిబ్బంది

# నేడే పోలింగ్

- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్
- జిల్లా పరిధిలోని రెండు అసెంబ్లీ స్థానాల బరిలో 37 మంది అభ్యర్థులు
- 4,66,677 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- జిల్లావ్యాప్తంగా 547 కేంద్రాలు
- వంద సమస్యాత్మక కేంద్రాలు
- విధుల్లో 1,310 మంది సిబ్బంది
- 1,700మంది పోలీస్ బలగాలతో భద్రతా ఏర్పాట్లు




సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబూషన్ సెంటర్ నుంచి సామగ్రితో కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): నేటి అంసెబ్లీ ఎన్నికలకు ఉమ్మడి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశారు. 12 నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ జరుగనున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగనున్నాయి. ఇందుకు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 547 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందుకు 2,178 బ్యాలెట్ యూనిట్లు కేటాయించారు.

## 1,700మందితో పోలీసు పహారా

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 1,700మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మొబైల్ వాహనాలకు కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా ఈ వాహనాలకు ఉన్న కెమెరాలు కంట్రోల్ రూంకు సమాచారం అందించడమే కాకుండా దృశ్య రూపంలో చూపించే ఏర్పాట్లు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు లోకల్ పోలీసులు, ఐదుగురు సెంట్రల్ ఫోర్స్ పహారా ఉంటుంది. సమస్యాత్మకమైన 100 పోలింగ్ కేంద్రాల్లో అదనంగా పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో నలుగురికి మించి గుమిగూడి ఉంటే కేసు నమోదు చేసే అవకాశాలున్నాయి. పార్టీల కార్యకర్తలు, నేతలు కండువాలతో ప్రచారం చేయరాదని పోలీసులు చెబుతున్నారు.

## 55 రోజుల్లో మొత్తం ప్రక్రియ

అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ ఇచ్చారు. నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ వెంటే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై, 10న ముగిసింది. 13న స్రుట్నీ, 15న ఉపసంహరణ ప్రక్రియ సాగింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడింది. నేడు పోలింగ్ కాగా, మరో మూడు రోజుల్లో అంటే.. వచ్చే నెల 3న కౌటింగ్ జరగనున్నది. మొత్తంగా ఎన్నికల ప్రక్రియ 55 రోజుల్లో ముగుస్తున్నది.



సిరిసిల్లలో రూట్‌మ్యాప్‌ను పరిశీలస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

## జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

అసెంబ్లీ ఎన్నికలకు అంతా సిద్ధమైంది. గురువారం జిల్లాలోని రెండు నియోజకవర్గాలు సిరిసిల్ల, వేములవాడలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందు కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 4,66,677 మంది ఓటర్లు ఉం డగా 37మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఉద యం 7గంటల నుంచి సాయంత్రం 5దాకా పో లింగ్ జరుగనుండగా, ఎన్నికల అధికార యంతా గ్రం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బుధవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది ప్రత్యేక బస్సులలో సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. ఎన్నికల బరిలో సిరిసిల్ల నియోజకవర్గంలో 21మంది అభ్యర్థులు, వేములవాడ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థులు రెండు నియోజకవర్గాలలో 37మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 547 పోలింగ్ స్టేషన్లు ఏ ర్పాటు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,44,426, వేములవాడలో 2,22,251 మంది మొత్తం 4,66,677లక్షల మంది ఓటు వినియోగించుకోనున్నారు. 1,310మంది ఎన్నికల సిబ్బంది విధు లు నిర్వర్తించనున్నారు. 100 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుండగా, మహిళల కోసం అధికారులు 10ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

### 1,700మంది పోలీసులతో భారీ బందోబస్తు

పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 1,700 మంది పోలీసులు భారీ బం దోబస్తు నిర్వర్తించనున్నారు. 91మంది మైక్రో సిబ్బంది. 2,178పోస్టల్ బ్యాలెట్లు, 378 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా పటిష్టం చేశారు. ఫిర్యాదుల కోసం 1227 సెంట్లరు పెట్టారు. సీవిజిల్ యాప్స్ 109 కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్ పర్యవేక్షించారు. జూనియర్ కళాశాల మైదానం నుంచి ఈవీఎంలతో ఎన్నికల సిబ్బంది బుధవారం వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 70బస్సులలో తరలివెళ్లారు. ఆర్టీసీ బస్సులతో ప్రైవేటు స్కూల్ బస్సులను కేటాయించారు. ఎన్నికల సందర్భంగా బందోబస్తులో ఉండే పోలీసు సిబ్బందికి ఎస్పీ అఖిల్‌మహాజన్ పోలీస్ హెడ్‌క్వార్టర్‌లోని మైదానంలో ప్రత్యేక సూచనలు చేశారు. తెలంగాణ పోలీసులతోపాటు బీఎస్ఎఫ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లకు చెందిన పోలీసులను జిల్లాకు రప్పించారు.





సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబూషన్ సెంటర్ నుంచి సామగ్రితో కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది



ఈవీఎంలు, ఎన్నిల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బస్సులో తరలివెళ్తున్న సిబ్బంది



సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని డిస్ట్రిబూషన్ సెంటర్‌లో పోలింగ్ సామగ్రిని పరిశీలిస్తున్న సిబ్బంది

